# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.06.11.2018.**

## 11 మంది వజ్రాల విక్రయ ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

### *వారి వద్ద నుండి సుమారు రూ.10 లక్షల విలువైన 10 వజ్రాలు స్వాధీనం*

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసిన కమీషనర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు వివిధ రకాల నేరాళ్లను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో సూరత్‌లో కొనుగోలు చేసిన వజ్రాలను విజయవాడ నగరంలో విక్రయించేందుకు సిద్ధపడ్డ 11 మంది ముఠా సభ్యులను విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు వలపన్ని చాకచక్యంగా అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుండి సుమారు రూ. 10 లక్షల విలువైన 10 వజ్రాలను మరియు నిందితులు ఉపయోగించిన కారు, 15 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**ఈ కేసులో అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :**

1) రాజమండ్రికి చెందిన రమేష్ చౌదరి (50)
2) నిడదవోలుకు చెందిన మొదుకూరి గోవింద్ (40)
3) రాజమండ్రికి చెందిన రామచంద్రుని పాల్ సుబ్బన్న (47)
4) విశాఖపట్నంకు చెందిన లంకా శ్రీను (36)
5) పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్లకు చెందిన ఎర్రా గణేష్ (44)
6) పశ్చిమదోదావరి జిల్లా సిద్దాంతానికి చెందిన సాధనాల రమేష్ (40)
7) గుంటూరుకు చెందిన పంచర్తి బాలసుబ్రమణ్యం (40)
8) కాకినాడకు చెందిన కొండిపూడి మణీంద్ర కుమార్ (48)
9) విజయవాడకు చెందిన తొండెపు శ్రీనివాసరావు (39)
10) విజయవాడకు చెందిన రాయన గురునాధం (53)
11) తణుకుకు చెందిన కునుకుళ్ళ శివశంకర్ (23)

రాజమండ్రికి చెందిన రమేష్ ఛౌదరి (50) అనే వ్యక్తి సుమారు 15 రోజుల క్రితం నిడదవోలుకు చెందిన మొదుకూరి గోవింద్ అనే వ్యక్తికి తన వద్ద ఉన్న 10 వజ్రాలను విక్రయించిపెట్టమని అందుకు కొంత కమీషన్ ముట్టజెబుతానని తెలియజేశాడు. తదనందరం గోవింద్ ఆ వజ్రాలను రాజమండ్రికి చెందిన రామచంద్రుని పాల్ సుబ్బన్న అనే వ్యక్తికి, అతని వద్ద నుండి లంకా శ్రీను అనే వ్యక్తి ద్వారా ఎర్రా గణేష్ అనే వ్యక్తికి, అతని వద్ద నుండి సాధనాల రమేష్‌కు, ఇతని నుండి పంచర్తి బాలసుబ్రమణ్యం మరియు మణీంద్ర కుమార్ అనే వ్యక్తి ద్వారా వజ్రాలు చేతులు మారుతూ వచ్చాయి. చివరకు నిందితులందరూ కలసి సురత్‌లో అతి తక్కువ ధరకు కొనుగోలు చేసిన వజ్రాలను రూ. 40 లక్షలకు అధిక ధరకు విజయవాడలో విక్రయించేందుకు సిద్దపడగా విజయవాడకు చెందిన తొండెపు శ్రీనివాసరావు, గురునాధం అనే వ్యక్తులు వీరికి జత కలిశారు. ఈ క్రమంలో సాధనాల రమేష్, ఎర్రా గణేష్ మరియు తణుకుకు చెందిన కారు డ్రైవర్ శివశంకర్ ముగ్గురు కలసి హుండాయ్ ఐ 10 కారులో (నెం. ఏపి37 సిఎం 9222) విజయవాడ చేరుకోగా ఇక్కడ మిగతా ముఠా సభ్యులు కలిశారు. అందరూ కలసి విజయవాడ డివి మేనర్ హోటల్ వద్ద రూ. 10 లక్షల విలువ చేసే వజ్రాలను సుమారు రూ. 40 లక్షలకు విక్రయించేందుకు సిద్ధపడగా సమాచారమందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఏసిపి శ్రీ జి.రాజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ శ్రీ రావి సురేష్‌రెడ్డి తన సిబ్బందితో దాడులు నిర్వహించి 11 మంది నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. నిందితుల వద్ద వజ్రాలు కొనుగోలుకు సంబంధించి ఎటువంటి పత్రాలు లేకుండా, ప్రభుత్వానికి ఎటువంటి పన్నులు చెల్లించకుండా చట్ట విరుద్ధంగా వజ్రాలు అసలు ధరకంటే అధిక ధరకు విక్రయించేందుకు సిద్దపడ్డారు.

విజయవాడ నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక పనుల గురించి ఎవరికైనా సమాచారం ఉన్న యెడల పోలీస్ కంట్రోల్ రూమ్ నెం. 2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4వ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090, చేరువ నేర నియంత్రణ అవగాహన రథం లేదా మీ దగ్గరలో ఉన్న ఇంటర్‌సెప్టర్ వాహనంలో విధులు నిర్వహిస్తు సిబ్బందికి గానీ లేదా టాస్క్‌ఫోర్స్ కార్యాలయం నెం. 0866 2575235కు సమాచారం అందిస్తే నిందితులను ఉపేక్షించకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ కమీషనర్ తెలిచేయడమైనది.

-- xx --